


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
19-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 198

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# డ్రగ్స్ తీగ దొరికితే.. డొంక కదులుతుందా?



## మొయినాబాద్ ఫామ్ హౌస్ ఘటనపై చురుగ్గా దర్యాప్తు

## మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చుట్టూ ఉచ్చు

## అభిషేక్ సింగ్ కోసం అన్వేషణ

**ప్రభాత సూర్య: తెలంగాణ బ్యూరో :** తెలంగాణ రాజకీయాలనే షేక్ చేస్తోంది డ్రగ్స్ కలకలం. మొయినాబాద్ డ్రగ్స్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. అయితే ఇది కేవలం డ్రగ్స్ కేసు మాత్రమే కాదు. హత్యాయత్నం, రాజకీయ కుట్రలు, అంతర్రాష్ట్ర డ్రగ్ నెట్వర్క్ వంటి కోణాల్లో విస్తరిస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే

# మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

- డిపిఆర్ లేదు..ప్రణాళిక లేకుండా ఎలా
- మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం
- పేదల ఇళ్లు కూల్చివేత దారుణం
- బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత
- అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కెటిఆర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్



**హైదరాబాద్, ప్రభాత సూర్య:** మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

2లో

# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

## తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం



- చేసిందీ..చేయబోయేది స్పష్టం చేశాం
- సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని విపక్షం
- గవర్నర్‌ను ఆహ్వానించేందుకు కూడా రాని కెసిఆర్
- ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు
- కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి
- జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సిఎం సమాధానం

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి.. లేనప్పుడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శు భాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాడా.. సభకు రావాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

2లో

# ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

## రాజ్యసభ ఓ ఓ పెన్ యూనివర్సిటీ

## సీనియర్ సభ్యుల సేవలు ఇతరులకు ఆదర్శం

## రిటైర్ అవుతున్న రాజ్యసభ సభ్యుల వీడ్కోలులో ప్రధాని మోడీ

## మాతో ప్రేమాయణం..మోడీతో అనుబంధం

## దేవేగౌడపై ఖర్గే ఛతురోక్తులు



న్యూఢిల్లీ,మార్చి18(ఆర్ఎన్ఎ):రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ,

2లో

# రేవంత్ ఆరేళ్ల సీఎం!



## 2029 లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు

## జమిని ఎన్నికల కారణం

## ఢిల్లీలోనే స్పష్టం చేసిన తెలంగాణ సీఎం

**తెలంగాణలో షెడ్యూల్ ప్రకారం అసెంబ్లీ ఎన్నికలు జరగవా? 2028లో ఎన్నికలు జరిగే అవకాశం లేదా? ఆ తరువాత సంవత్సరం సార్వత్రిక ఎన్నికలతో పాటు జరుగుతాయా? తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వెనుక దాగి ఉన్న పరమార్థం ఏంటి? ఆయనకు పూర్తి సమాచారం ఉందా? తాజాగా ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. 2028లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉండవని తేల్చేశారు.**

**ప్రభాత సూర్య,తెలంగాణ బ్యూరో :** 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని తేల్చి చెప్పారు. ఒక విపక్ష సీఎం వచ్చి ఢిల్లీ వేదికగా ఈ వ్యాఖ్యలు చేయడం జాతీయ స్థాయిలో హాట్ టాపిక్ అవుతోంది. రాజకీయంగా విస్తృత చర్చకు దారితీస్తోంది.

**గత కొన్నేళ్లుగా ప్రచారం..**

2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జమిలి ఎన్నికల వార్తలు వస్తూనే ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికలతో పాటు అన్ని రాష్ట్రాలకు ఒకేసారి పోలింగ్ నిర్వహించాలన్నదే ఈ జమిలి ముఖ్య ఉద్దేశ్యం. అయితే రకరకాలుగా దీనిపై చర్చ నడుస్తూనే ఉంది.

2లో



# రాష్ట్రం సిగలో మరో మణిహారం

## 2న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

- రైతు ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న నర్మెట్ట
- నేడుప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల
- వ్యవసాయం, పశుసంవర్ధక అనుబంధ రంగాల స్టాల్స్
- 22 వరకు కొనసాగునున్న రైతు ఉత్సవం

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిలిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22న ఘనంగా ప్రారంభంకానుంది.

2లో



2లో

# టిడిపిలోకి దగ్గుబాటి ఫ్యామిలీ?

## కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం పురందేశ్వరి కఠిన నిర్ణయం

## బిజెపిలో తగ్గిన ప్రాధాన్యం

## వచ్చే ఎన్నికల్లో కుమారుడి పొలిటికల్ ఎంట్రీ

# ఇరాన్‌కు వరుస ఎదురు దెబ్బలు

- ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మయిల్ ఖతీబ్ హతం
- ప్రకటించిన ఇజ్రాయిల్ రక్షణమంత్రి
- హర్మూజ్ జలసంధి వద్ద భారీ సైనిక చర్య
- 5 వేల పౌండ్ల డీప్ పెనెట్రేటర్ బాంబుల ప్రయోగం
- అమెరికా తీరుపై మండిపడుతున్న ఇరాన్



2లో

# మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో వాదోపవాదాలు

- మూసీని అడ్డుకుంటున్న విపక్ష బిఆర్ఎస్
- రాజకీయాలు చేస్తోందంటూ మండిపడ్డ భట్టి
- డిపిఆర్ సిద్ధం చేశామన్న మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, ప్రభాత సూర్య:** తెలంగాణ అసెంబ్లీ వేదికగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై అధికార కాంగ్రెస్ మరియు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. మూసీ ప్రాజెక్టుపై తెలంగాణ శాసనసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. మూడోరోజు సమావేశాలు

2లో

# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు. సభ సంప్రదాయాలను విపక్ష నేత గౌరవించకపోవడం రాష్ట్రానికి మాయని మచ్చ. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటిదాకా కోటీ 6 లక్షలకు పైగా జీతభత్యాలు పొందారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని అన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు మాజీ ప్రధాని పీవీ విధానాలే కారణం. పీవీ నరసింహారావు, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి తొలిసారి హైటెక్ సిటీకి పునాది రాయి వేశారు. అనంతరం చంద్రబాబు, వాజ్‌పేయీ హైటెక్ సిటీని పూర్తి చేశారు. ప్రస్తుతం ఏఐ ద్వారా లక్షలాది ఉద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో మనం భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంది. సవాళ్లను ఎదుర్కోవడంపై విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టాం' అని సీఎం అన్నారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం చరిత్రాత్మకమని ఉద్ఘాటించారు. గవర్నర్ చేసిన ప్రసంగం కేవలం అక్షరాల రూపంలో ఉన్న ఆలోచనలు కాదని.. తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శి అని వ్యాఖ్యానించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం ఎదగడానికి అవసరమైన విశిష్ఠ ప్రణాళిక అని తెలిపారు. అలాంటి గొప్ప సంకల్పాన్ని, పవిత్ర శాసన సభ వేదిక నుంచి రాష్ట్ర ప్రజల ముందు ఉంచిన గవర్నర్ శుక్లాకి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ వస్తారని అనుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త గవర్నర్‌కు కేసీఆర్ శుభాకాంక్షలు చెబుతారని భావించామని.. కానీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలు బుద్ధిచెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా ఇప్పుడూ అదే తీరుగా బీఆర్ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. డిసెంబర్ 1, 2023 నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రూ. 1.6కోట్లకు పైగా జీతభత్యాలు పొందారని ప్రస్తావించారు. అసెంబ్లీలో కేసీఆర్ తన విధులకు హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకోవడంపై ఒక నిర్ణయం తీసుకోవాలని అన్నారు.ఇప్పటికైనా కేసీఆర్ సభకు రావాలని, వస్తారని ఆశిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గత చరిత్రను అనుభవాలుగా మార్చుకుంటూ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలని గవర్నర్ ప్రసంగంలో వివరించారని అన్నారు. సంక్షోభ సమయంలో దేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు.

# రేవంత్ ఆరేళ్ల సీఎం!

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా విపక్షాలు ఈ ఎన్నికలపై కొండంత ఆశ పెట్టుకున్నాయి. అదిగో పులి అంటే ఇదిగో నక్క అన్నట్టుగా జమిలి ఎన్నికలపై ప్రచారం నడిచింది. 2027 ద్వితీయార్థంలో జరుగుతాయని కొందరు.. కాదు కాదు 2034లో జరుగుతాయని మరికొందరు ఎవరి వాదనలు వారు వినిపించారు. ఇటువంటి పరిస్థితుల్లో 2029 సార్వత్రిక ఎన్నికలతోనే జమిలి ఎన్నికలు జరుగుతాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం చూస్తుంటే మాత్రం ఏదో జరుగుతోందన్న అనుమానం ఉంది. అదే జరిగితే తెలంగాణలో రేవంత్ రెడ్డికి మరో ఏడాది పాలన సాగించే అవకాశం దక్కనుంది అన్నమాట.

**తరచూ అదే ప్రచారం..**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచింది కాంగ్రెస్ పార్టీ. రేవంత్ రెడ్డి అనూహ్యంగా సీఎం అయ్యారు. అయితే తరువాత 2024 సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్తో పాటు బిజెపి సత్తా చాటాయి. కాంగ్రెస్ ఎనిమిది పార్లమెంట్ సీట్లు.. బిజెపి 8 పార్లమెంట్ స్థానాలు దక్కించుకున్నాయి. గులాబీ పార్టీకి ఒక్క పార్లమెంట్ సీటు కూడా రాలేదు. అయితే ఇటీవల జరుగుతున్న పరిణామాలతో తెలంగాణలో పొలిటికల్ సీన్ మారుతోంది. వచ్చేది తమ ప్రభుత్వమేనని గులాబీ పార్టీ బలంగా వాదిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఇప్పట్లో తెలంగాణలో ఎన్నికలు జరగవు అని తేలిపోయింది. కచ్చితంగా 2029లో జమిలి ఎన్నికలు దిశగా బిజెపి అడుగులు వేస్తోందని రేవంత్ రెడ్డికి సమాచారం ఉంది. అందుకే ఢిల్లీ వచ్చి ఆయన ప్రత్యేక ప్రకటన చేశారు. పొలిటికల్ వర్గాల్లో సరికొత్త చర్చకు తెర తీశారు.

**ఎత్తుకు పైఎత్తులు..**

అయితే తెలంగాణలో బిజెపి బలపడితే గులాబీ పార్టీ బలహీనం అవుతుందన్న అంచనా ఉంది. అయితే భారతీయ జనతా పార్టీ అంతర్గత విభేదాలతో సతమతమవుతోంది. మరోవైపు గులాబీ పార్టీకి ఇంటి పోరు ఉంది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ పట్టు బిగిస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఒక ఏడాది అదనంగా పాలించే అవకాశం వచ్చింది రేవంత్ రెడ్డికి. సో రేవంత్ ఆరేళ్లపాటు సీఎంగా కొనసాగనున్నారు అన్నమాట.

# మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

ఈ మేరకు అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దాటవేసే ధోరణిలో సమాధానం ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ప్రణాళికలు లేవని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు.. లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. మూసీ ప్రాజెక్టు కోసం రుణం మంజూరైందని గతంలో మంత్రి చెప్పారని తెలిపారు. డీపీఆర్ కూడా సబ్మిట్ చేయలేదని అప్పుడు ఏడీబీ చెప్పిందని పేర్కొన్నారు. రుణం మంజూరు కాలేదని ఈ నెల 11వ తేదీన ఏడీబీ లేఖ ఇచ్చిందన్నారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని గతంలో ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. 18 నెలలు పడుతుందన్న డీపీఆర్ రెండు నెలల్లో ఎలా వచ్చిందని ప్రశ్నించారు.మూసీ ప్రాజెక్టు మొదటి ఫేజ్ తర్వాత ఎన్ని ఫేజులు ఉంటాయని కేటీఆర్ అడిగారు. మూసీ ప్రాజెక్టుకు ఎన్ని ఫేజులు ఉన్నాయని ప్రశ్నించారు. రూ. 16వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టు లక్షన్నర కోట్లు ఎందుకు అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టులో బఫర్ జోన్ ఎంత అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుతో వేలాది మంది నష్టపోతున్నారని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతో రేవంత్ సర్కార్ గృహ మేధ యాగం చేస్తోందని మండిపడ్డారు. బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీలకు కాంట్రాక్టు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు.

# ఇరాన్‌కు వరుస ఎదురు దెబ్బలు

టెహ్రాన్: సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనే మరణం తర్వాత ఇరాన్‌కు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. టెహ్రాన్‌పై రాత్రికి రాత్రి జరిపిన దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మయిల్ ఖతీబ్ మృతి చెందినట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ బుధవారంనాడు ప్రకటించారు. ఇరాన్ సీనియర్ అధికారులు ఎవరినైనా సరే ఎలాంటి అదనపు అనుమతులు అవసరం లేకుండా మట్టుబెట్టాలని మిలిటరీకి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహు స్వేచ్ఛనిచ్చినట్టు ఆయన తెలిపారు. అయితే ఇస్మయిల్ ఖతీబ్ మృతి వార్తలను ఇరాన్ ఇంకా ధ్రువీకరించలేదు. కాగా, ఇస్మయిల్ ఖతీబ్ మృతికి ఒక రోజు ముందే ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ సైతం ఇజ్రాయెల్ దాడుల్లో మరణించారు.

# టిడిపిలోకి దగ్గుబాటి ఫ్యామిలీ?

**ఆంధ్రప్రదేశ్ బ్యూరో :** దగ్గుబాటి పురందేశ్వరి ఎందుకు కనిపించడం లేదు? ఆమె పొలిటికల్ గా కీలక నిర్ణయం తీసుకున్నారా? ఇకనుంచి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకూడదని భావిస్తున్నారా? తన బదులు వారసుడిని రంగంలోకి దించాలని చూస్తున్నారా? గత కొద్దిరోజులుగా పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. రాజమండ్రిలో స్థానిక ఎంపీ పురందేశ్వరి కనిపించడం లేదని ఫ్లెక్సీలు వెలుస్తుండడం విశేషం. అయినా సరే పురందేశ్వరి కనిపించడం లేదు. దీంతో ఆమె కఠిన నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో ఆమె రాజమండ్రి పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా గెలిచారు. అప్పటికే ఆమె బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్నారు. తప్పకుండా ఆమెకు కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కుతుందన్న అంచనాలు ఉండేవి. బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించాక ఆ ప్రచారమే ఎక్కువగా నడిచింది. కేంద్ర మంత్రిగా చాన్స్ ఇచ్చేందుకే బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి తొలగించారని టాక్ నడిచింది. కానీ అనూహ్యంగా ఏపీ నుంచి నర్సాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస వర్మ కు బిజెపి తరఫున కేంద్ర మంత్రి పదవి దక్కింది.

**చంద్రబాబుతో విభేదించి..**

నందమూరి ఎన్టీ రామారావు వారసురాలిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు పురందేశ్వరి. తొలుత ఆమె భర్త వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు. చంద్రబాబుతో కలిసి ఎన్టీఆర్ నాయకత్వాన్ని విభేదించారు. 1995లో తెలుగుదేశం పార్టీ సంక్షోభంలో చంద్రబాబుకు అండగా నిలిచారు దగ్గుబాటి వెంకటేశ్వరరావు. కానీ తరువాత చంద్రబాబును విభేదించి తన భార్య పురందేశ్వరి తో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి ఎంట్రీ ఇచ్చారు. 2004లో బాపట్ల పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి ఎంపీగా గెలిచారు పురందేశ్వరి. అలా పార్లమెంటులో అడుగు పెట్టారు. 2009లో మాత్రం ప్రత్యేక పరిస్థితుల్లో విశాఖ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ నుంచి రెండోసారి ఎంపీగా గెలిచారు. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ 2 లో కేంద్ర మంత్రిగా వ్యవహరించారు పురందేశ్వరి. అలా కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ఒక పట్టు సాధించారు ఆమె. అయితే 2014లో రాష్ట్ర విభజన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోయింది. ఆ సమయంలోనే బిజెపిలోకి వచ్చారు పురందేశ్వరి. టిడిపి తో పొత్తులో భాగంగా రాజంపేట ఎంపీ అభ్యర్థిగా బిజెపి నుంచి బరిలో దిగి ఓడిపోయారు.

**బిజెపి రాష్ట్ర చీఫ్ గా ...**

అయితే 2018లో ఎన్డీఏ నుంచి బయటకు వచ్చింది తెలుగుదేశం పార్టీ. బిజెపిని విభేదించింది. బిజెపితో రాజకీయంగా తెలుగుదేశం పార్టీ విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. 2019లో వేర్వేరుగా పోటీచేసాయి ఆ రెండు పార్టీలు. ఆ ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయింది తెలుగుదేశం పార్టీ. ఆ సమయంలో బిజెపిలో కొనసాగుతూ వచ్చారు పురందేశ్వరి. 2023లో సోము వీర్రాజు అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు నుంచి తొలగించబడ్డారు. ఆ సమయంలో దగ్గుబాటి పురందేశ్వరి ఏపీ బీజేపీ చీఫ్ గా నియమితులు అయ్యారు. తెలుగుదేశం పార్టీతో 2024లో బిజెపి పొత్తు వెనుక పురందేశ్వరి కృషి ఉంది. బిజెపితో పాటు జనసేన తెలుగుదేశం పార్టీతో పొత్తు కుదుర్చుకుంది. ఆ సమయంలో బిజెపి చీఫ్ గా ఉన్న పురందేశ్వరి రాజమండ్రి పార్లమెంటు స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు. పురందేశ్వరి గెలిస్తే కచ్చితంగా కేంద్రమంత్రి అవుతారని అంచనాలు ఉండేవి. కానీ ఆమె రాజమండ్రి నుంచి గెలిచారు కానీ కేంద్ర మంత్రివర్గంలో ఆమెకు ఛాన్స్ దక్కలేదు. ఆపై జోడు పదవులు నేపథ్యంలో ఆనవాయితీ ప్రకారం బిజెపి రాష్ట్ర చీఫ్ పదవిని వదులుకోవాల్సి వచ్చింది. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పురందేశ్వరికి ప్రాధాన్యం తగ్గినట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో పురందేశ్వరి వారసుడు తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం నడిచింది. 2029 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి అసెంబ్లీకి పోటీ చేయాలని భావిస్తున్నారట ఆమె కుమారుడు. అందుకే తాను బిజెపిలో యాక్టివ్ గా ఉంటే కుమారుడి రాజకీయ జీవితానికి అడ్డంకిగా మారుతుందని భావించారట పురందేశ్వరి. అందుకే పూర్తిగా యాక్టివ్ తగ్గించారు. 2029 ఎన్నికలకు ముందు దగ్గుబాటి ఫ్యామిలీ టిడిపిలో చేరడం ఖాయమని ప్రచారం నడుస్తోంది. చూడాలి ఈ ప్రచారంలో ఎంత నిజం ఉందో?

# ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

(మొదటి పేజీ తరువాయి)

పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు.రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు.ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విబేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు.

# మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో వాదోపవాదాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభం కాగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. మూసీ ప్రాజెక్టుపై ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్ తదితరులు మాట్లాడారు. మూసీ ప్రక్షాళనను బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ తన స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలోని పేదల జీవితాలను మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే, ప్రతిపక్షం మాత్రం రాజకీయ లబ్ధి కోసం అడ్డుపడుతోందని ఆయన ఆరోపించారు. మూసీ నిర్వాసితుల పునరావాసంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బాధితులకు అదే ప్రాంతంలో అత్యాధునిక అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు.

# రాష్ట్రం సిగలో మరో మణిహారం

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శనశాలలను ప్రారంభించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ రైతు మహోత్సవంలో వ్యవసాయం, పశుసంవర్ధక , అనుబంధ రంగాలకు సంబంధించిన మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్ కంపెనీలు మరియు ప్రైవేట్ సంస్థలు తమ ఆధునిక సాంకేతికతలు, సేవలు, అవకాశాలను రైతులకు పరిచయం చేయనున్నాయి. బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్‌లు, ప్రైవేట్ కంపెనీల నిపుణులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా ముఖాముఖి చర్చించే ప్రత్యేక వేదికను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైతు ఉత్సవం ఈ నెల 22 వరకు కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖ శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీతలు,అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. నెల 22న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేయనున్నారు. అదే రోజున ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ దగ్గర 80 కోట్లతో నిర్మించే రిఫైనరీ యూనిట్ కి శంకుస్థాపన కూడా చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి గారు రైతులతో వ్యవసాయరంగంలోని కీలక అంశాలపై ప్రత్యక్షంగా ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే ఈ వేదిక నుండే ముఖ్యమంత్రిగారు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. నర్మెట్టలో ప్రారంభమవుతున్న ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు మైలురాయిగా నిలవనుంది. దీని ద్వారా ఆయిల్ పామ్ రైతుల సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గి, రైతుల ఆదాయం పెరుగుటకు దోహదపడనుంది. రైతులు మరియు ప్రజా ప్రతినిధుల విజజప్తి మేరకు, కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి మద్ధతు లేకపోయిన గత ఖరీఫ్ లో మొక్కజొన్న కొనుగోళ్లు చేసినట్లు, ఈ యాసంగి కూడా ప్రభుత్వం కొనుగోళ్లు చేయడానికి సిద్ధంగా ఉందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

# డ్రగ్స్ తీగ దొరికితే.. డొంక కదులుతుందా?

గులాబీ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. పోలీసు విచారణలో సైతం రోహిత్ రెడ్డి ప్రమేయంపై గట్టి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రోహిత్ రెడ్డి సూచనలతోనే ఆయన డ్రైవర్ శరత్.. సాఫ్ట్వేర్ ఇంజనీర్ అభిషేక్ సింగ్ అనే వ్యక్తి వద్ద నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు తేలింది. అయితే ఇదేదో ఒకటి రెండు సార్లు జరిగిన వ్యవహారం కాదు. దీని వెనుక పగడ్బందీ నెట్వర్క్ ఉండవచ్చు అని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న అభిషేక్ సింగ్ కీలక నిందితుడిగా భావిస్తున్నారు.

**దొరకనున్న డ్రగ్స్ లింక్...**

అయితే తీగ లాగితే డొంక మొత్తం కదలనున్నట్లు తెలుస్తోంది. పరారీలో ఉన్న అభిషేక్ సింగ్ దొరికితే మాత్రం భాగ్యనగరంలో ఉన్న హై ప్రొఫైల్ వ్యక్తులు, సినీ రాజకీయ ప్రముఖులు పట్టుబడే అవకాశం ఉంది. డ్రగ్స్ ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది? ఎవరు సరఫరా చేస్తున్నారు అనే గుట్టు బయటపడే ఛాన్స్ కనిపిస్తోంది. అయితే ఇప్పుడు అందరివేళ్ళు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పై చూపిస్తున్నాయి. ఆయన చుట్టూ ఉచ్చు బిగుస్తోంది.

**రోహిత్ చుట్టూ విచారణ..**

రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, నమిత అనే వ్యక్తులపై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. డ్రగ్స్ లావాదేవీల్లో తలెత్తిన ఆర్థిక విభేదాలు, పంపకాల్లో వచ్చిన తేడాలే ఈ గొడవలకు కారణం అని తెలుస్తోంది. అయితే ఈ ఘటన తెలంగాణ రాజకీయాల్లో విపరీతమైన ప్రభావం చూపుతోంది. అధికార యంత్రాంగం పై ఒత్తిడి రాకుండా నిష్పక్షపాతంగా కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేపడితే మాత్రం దీని మూలాలు దొరికే ఛాన్స్ కనిపిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ పోలీసులు కాల్ డేటా రికార్డులు, బ్యాంకు లావాదేవీలను నిశితంగా పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా రోహిత్ రెడ్డి చుట్టూ ఇప్పుడు విచారణ సాగుతోంది. మరోవైపు రోహిత్ రెడ్డి కి నోటీసులు జారీచేసింది బిఆర్ఎస్ హై కమాండ్. అసలే కష్టాల్లో ఉన్న గులాబీ పార్టీకి రోహిత్ రెడ్డి మరింత కష్టాల్లో ముంచేశారు. అయితే అంతిమంగా ఈ కేసు ఎటువైపు వెళుతుందో చూడాలి.

# ఆలేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో 10t BEC సమావేశం విజయవంతం ....





**ఆలేరు మార్చి 18 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సౌత్ సెంట్రల్ రైల్వే మద్దూరు యూనియన్ కార్యాలయంలో ఆలేరు బ్రాంచ్ కార్మికుల ఆత్మీయ సమ్మేళన సమావేశం బ్రాంచ్ చైర్మన్ తిరుపతి రావు, సెక్రెటరీ ఎలేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డివిజన్ సెక్రటరీ పి. రవీందర్, ఏడిఎస్ అధ్యక్షులు చిలుకు స్వామి పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ సమస్యలు, భవిష్యత్తు కార్యచరణ పై ముఖ్య సూచనలు చేశారు. కార్మికుల హక్కులను కాపాడటంలో మా యూనియన్ ఎప్పటికీ ముందుంటుందని అన్నారు. రైల్వే ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వారి న్యాయమైన హక్కులను సాధించేందుకు యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ సమావేశం విజయవంతం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజర్ వేణుబాబు, వైస్ చైర్మన్, అసిస్టెంట్ సెక్రటరీలు జె. స్వర్ణలత, బి. రవి కిరణ్, శ్రీధర్, తిరుపతి, ప్రవీణ్, రమేష్, మహేందర్, మహిళా ఉద్యోగులు సరిత, రాజ్యలక్ష్మి, హేమలత, రవళి, ప్రతిభ, సరిత, వర్కింగ్ కమిటీ మెంబర్స్ పరుశరాములు వెంకటేష్, శ్రీకాంత్, రాజు, మల్లేష్ బ్రాంచ్ లెవెల్ కార్మికులు పాల్గొన్నారు.



## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందజేత....

**ఆలేరు మార్చి 18 ప్రభాత సూర్య.:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని తుర్పుగూడెం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్లా అనిత సహకారంతో ముస్లిం సోదరులకు బుధవారం రోజున రంజాన్ తోఫా (కానుక) అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని మురళి, మాజీ సర్పంచ్ వంగాల శ్రీశైలం, రెండో వార్డు సభ్యులు గజరాజుల శిరీష బుచ్చి రాములు, ఆరో వార్డ్ అందె నర్సింగ్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాజరాజుల ఉపేందర్, తశీడ నరసింహులు, గాజుల ముత్తయ్య ,కసాబు కృష్ణ ,అందె నరేష్, బండి శేఖర్, తమాస్ చెన్నయ్య, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఆలేరు మండల్ సోషల్ మీడియా కన్వీనర్



## దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

**చౌటుప్పల్, మార్చి 18, ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామంలో చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో తాడూరు వెంకట్ రెడ్డి తండ్రి స్వర్గీయ తాడూరి బుచ్చి రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని తాడూరి బుచ్చిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు అర్ధ వెంకటరెడ్డి,నాయకులు తదితరులు హాజరయ్యారు.

# పీడిత ప్రజల కోసం పోరాటాలు చేసి పది లక్షల ఎకరాలు పేదలకు పంచిన వీరవనిత స్వరాజ్యం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి

**మిర్యాలగూడ , మార్చి 18:-( ప్రభాత సూర్య):** భూస్వామ్య కుటుంబంలో పుట్టినా పీడిత ప్రజల కొరకు అహర్నిశలు పోరాటాలు చేసిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో సభ జరిగింది. మొదట ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి రంగారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం భు త్తి కోసం మానవాళి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె నిజాం, రజాకార్లకు భూస్వాములకు వ్యతిరేకంగా తుపాకీ పట్టి పోరాటాలు చేసి పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత వారికి దక్కిందన్నారు. వారి పోరాట ఫలితంగానే 10 లక్షల ఎకరాలు పేదలకు పంచడం జరిగిందని వెట్టిచాకిరిని రద్దు చేయించారని అలాంటి పోరాటాలు నేటి యువతకు ఆదర్శమన్నారు. ఎత్తిన ఎర్ర జెండా దించకుండా ఆ జెండా దేశవ్యాప్తంగా రెపరెపలాడాలని ఆశించిన రోజు రావాలన్నారు. ప్రపంచ సంపదను కొందరికే దోచుకోవడం కోసం పాలకులు పెట్టుబడిదారులకు గులాంగిరి చేస్తున్నారని అలాంటి పాలకులను పారదోలి పేదలకు న్యాయం చేయాలన్నది ఆమె ఆశయమన్నారు. అందుకు ఆమె ఎంచుకున్న మార్గం మార్క్సిజమేనని ఆ సిద్ధాంతం వల్లనే మానవాళికి విముక్తి అన్నారు. మతాల పేరుతో మతోన్మాదులు చేస్తున్న కుట్రలను వారి రెచ్చగొట్టే



ప్రసంగాలను యువత వినకుండా సరైన మార్గాన్ని ఎంచుకోవాలని ఆమె ఆశించారన్నారు. తుది శ్వాస వరకు ఆమె పోరాటాలు చేసిందని నేడు సఫలీకృతం అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు మంగారెడ్డి, పట్టణ కార్యదర్శులు గౌతమ్ రెడ్డి భావండ్ల పాండు, జగదీష్ చంద్ర పాల్గొన్నారు.

# రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్



**రామన్నపేట, మార్చి 18(ప్రభాత సూర్య):** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచాలని, ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నూతన ఆసుపత్రి భవనమునకు 40 కోట్ల రూపాయలు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచాలని, ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నూతన ఆసుపత్రి భవనమునకు 40 కోట్ల రూపాయలు కేటాయించాలని, అన్ని రకాల జబ్బులకు వైద్యం అందించడానికి డాక్టర్స్ ను నియమించాలని, 24 గంటలు డాక్టర్స్ అందుబాటులో ఉండాలని, అన్ని రకాల జబ్బులకు వైద్యం అందించడానికి పరికరాలు ఏర్పాటు చేయాలని, హాస్పిటల్స్ లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరుతూ గత 3 రోజులుగా రామన్నపేట మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో “ నిరవధిక నిరాహార దీక్షలు “ చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేష్ , మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ల నరసింహ చారి, కందుల హన్మంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, నాగాటి ఉపేందర్, వేముల సైదులు, శానకొండ రామును కలిసి సంపూర్ణ మద్దతు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ గ్రామీణ పేదలకు కీలకంగా ఉపయోగపడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి అనేక రకాల సమస్యలకు నిలయంగా మారిందని అన్నారు. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు వైద్యం అందడం లేదని అన్నారు. ఎ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా జిల్లా కేంద్రం లేదా హైదరాబాద్ గాంధీ లేదా హుస్మానియ హాస్పిటల్ కు పంపుతున్నారని అన్నారు. చాలా మంది హైదరాబాద్ కు పోలెక , ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించు కోవడానికి డబ్బులు లేక ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి ఈ బడ్జెట్లో 40 కోట్లు రూపాయలు కేటాయించాలని, 100 పడకల స్థాయికి రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిని పెంచాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేసినారు. ప్రభుత్వం స్పందించిక పోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని నర్సింహ హెచ్చరించారు.



# ఆశ్రమ విద్యార్థులకు బట్టలు పంచిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

**తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలుగు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు**

**రామంతపూర్, మార్చి 18(ప్రభాత సూర్య):** హైదరాబాద్ రామంతపూర్ డాన్ బాస్కో అనాథ పిల్లల ఆశ్రమంను తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో ఉన్న పిల్లల పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆశ్రమ ఫాదర్తో మాట్లాడటం జరిగింది. డాన్ బాస్కోలో ఉంటున్న చిన్నారులు చదువులలో, చేతివృత్తుల్లో ఎంతో ప్రావీణ్యం సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదుగుతున్నందుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని గోపి రజక అన్నారు. ప్రతిఒక్కరు సమాజానికి ఎంతో కొంత సహాయం చేయాలని చేయించాలని అన్నారు. ‘పే బ్యాక్ టు సొసైటీ ‘ అని చెప్పిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను గుర్తుచేసుకున్నారు. చిన్నారులకు, తెలుగు రాష్ట్రాల రజక బంధుమిత్రులకు ముందస్తుగా తెలుగు నూతన సంవత్సర, ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.

## ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో అమావాస్య పర్వదిన సందర్భంగా ఫలహారం పంపిణీ..



**ఆలేరు మార్చి 18 ప్రభాత సూర్య:** ఐ వి ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సారాబు సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు మరియు ఆస్పత్రిలో పనిచేసే సిబ్బందికి అమావాస్య పర్వదినాన సందర్భంగా బుధవారం రోజున ఉదయం ఫలహారం అందజేశారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ వంగపల్లి ఆంజనేయస్వామి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, తోట ప్రశాంత్, జిల్లా యువజన నాయకులు పడకంటి సందీప్, బచ్చు మణికంఠ పాల్గొన్నారు.


## ద్వారక నగర్ కాలనీలో భజరంగ్ యూత్ అసోసియేషన్ వారు డెవలప్మెంట్ కార్యక్రమం పై అవగాహన....

### అభివృద్ధికి యువత ముందుండాలి.. తాళ్లపల్లి మహేష్..



**ఆలేరు మార్చి 18 ప్రభాత సూర్య: .** ఆలేరు పట్టణంలోని ద్వారక నగర్ కాలనీలో బజరంగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు మేరా యువ భారత్ నల్గొండ వారు నిర్వహించే యూత్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో పాల్గొని యువతకు ప్రభుత్వం తరఫున వచ్చే కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. యువతను సన్మార్గంలో నడుపుతూ,సమాజ అభివృద్ధికి యువత ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ - నల్గొండ యూత్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్-ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ తాళ్లపల్లి మహేష్ ,భజరంగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వా.సాయికుమార్, ఉపాధ్యక్షుడు వా. వెంకట్ ,ప్రధాన కార్యదర్శి వా.సందీప్, వీ.ప్రదీప్ , శివకుమార్, కిరణ్, రాజు,వివేక్,భాను ,సతీష్, నవీన్ వంశీ, నాగరాజు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి


SCHEDULED TRIBES WELFARE ASSOCIATION - ST UNION

**పెగడపల్లి మార్చి18(ప్రభాత సూర్య):** పెగడపల్లి మండలం ఏడుమోటలపల్లె గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని ఈరోజు జగిత్యాల జిల్లా సహకార సంఘం డి సి ఓ మనోజ్ వద్ద నుండి ఆల్ ఇండియా బంజారా సేవా సేవా సంగ్ యువజన జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగవత్ జీవన్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ నాగవత్ శ్రీనివాస్ నాయక్ డి సి ఓ మనోజ్ వద్ద నుండి రిసీవ్ కాపీ తీసుకున్నారు వారు సానుకూలంగా స్పందిస్తూ నూతనంగా మంజూరైన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం సొసైటీ ద్వారా వడ్ల కొనుగోలు చేసి ఈ బిట్ కేంద్రాన్ని ప్రారంభించాలని కూరగా సానుకూలంగా స్పందిస్తూ జగిత్యాల జిల్లా డి సి ఓ మనోజ్ సొసైటీ సంఘం ద్వారా బిట్ కేంద్రాన్ని నడిపిస్తామని హామీ ఇచ్చారు



## నానో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన ,నానో యూరియా వినియోగం వల్ల భూసారం పెరుగుతుంది


**మిర్యాలగూడ మార్చి 18 ( ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామపంచాయతీలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ ) ఆధ్వర్యంలో రైతులకు నానో ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎడిఎ మండల వ్యవసాయ అధికారి శ్రీ డి. సైదానాయక్, రైతులకు నానో ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. నానో యూరియా వాడకం ద్వారా భూసారం మెరుగుపడి, పంటలకు అధిక దిగుబడులు లభిస్తాయని, రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయన్నారు. అదేవిధంగా పంటలకు రోగనిరోధక శక్తి పెరిగి, చీడపీడల ప్రభావం తగ్గే అవకాశం ఉందన్నారు. ఇతర రసాయన మందులతో కలిసి నానో యూరియాను స్ప్రే చేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర్యనాయక్, ఏఈవోలు శ్రీ మాలావత్ రమేష్, షఫీ, మాజీ సర్పంచ్ శ్రీ సైదానాయక్, సంద్రాల వెంకన్న, శ్రీ శ్రీనివాస్, మంగ్తనాయక్, లింగయ్య, శంకర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ నూతన కన్వీనర్ గా కొమ్ము శ్రావణ్ ...



**ఆలేరు మార్చి 18 ప్రభాత సూర్య :** బజరంగ్ దళ్ నూతన కన్వీనర్ గా ఎన్నికైన కొమ్ము శ్రావణ్ ను ఆలేరు మున్సిపల్ లో బుధవారం రోజున శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బజరంగ్ దళ్ కన్వీనర్ శ్రావణ్ మాట్లాడుతూ భారతదేశంలోనే ఒక హిందూ యువజన సంస్థ బజరంగ్ దళ్ అని అన్నారు యువత హిందూ ధర్మం మరియు సంస్కృతిని రక్షించడం కోసం కదలి రావాలని అన్నారు. బజరంగ్ దళ్ యువతలో దేశభక్తి సాంప్రదాయ విలువలను పెంపొందిస్తుందని అన్నారు. గోవుల రక్షణకై బజరంగ్ దళ్ నిర్విరామంగా పోరాటం చేస్తుందని తెలిపారు .ధర్మరక్షణకై హిందూ యువకులంతా ఐక్యమై పోరాటం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ పాసికంటి సంపత్, శ్రీరామ్ సేన ఆలేరు అధ్యక్షులు మైదంభాస్కర్, ప్రధాన కార్యదర్శి పేరపు ఆనంద్ ,కోశాధికారి ఆలేటి శ్రీకాంత్, కార్యదర్శి చింతకింది వినయ్, పడకండి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ లో ఆస్తిపన్ను బకాయిలు 20.53కోట్లు వసూలు కోసం ఇంటి వద్దకే





**మిర్యాలగూడ మార్చి 18:- (ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ పట్టణంలో ఆస్తి పన్ను బకాయిదార్ల నుండి ఉగాది, రంజాన్ పండగల అనంతరం ఉధృతం చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకోసం జప్తుల వాహనం సిద్ధం చేశారు. మొండి బకాయి దారుల ఇంటి వద్దకే వాహనం వెళ్లి తుది అస్త్రం జప్తు వాడనున్నట్టు తెలిసింది. మిర్యాలగూడ మునిసిపల్ ప్రజలు ఆస్తిపన్ను బకాయిలు సుమారు రూ. 20. 53కోట్లు ఉండగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిమాండ్ రూ. 9. 55కోట్లు ఇందులో ఇప్పటివరకు రూ. 5. 73కోట్లు వసూలు కాగా ఇంకా సుమారు పది కోట్ల రూపాయల వరకు వసూలు చేస్తే 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు సుమారు 15కోట్ల రూపాయల వరకు వస్తాయని అందుకోసం మార్చి నెలాఖరులోగా లక్ష్యం చేరికోవాలని ఇక జాప్తులే శరణ్యమని జప్తు వాహనంతో అధికారులు, సిబ్బంది బయలు దేరనున్నట్టు తెలిసింది. సుమారు 500 మంది దీర్ఘ కాలిక బకాయిలున్న వారికి రెడ్ నోటీసులు కూడ జారీ చేశారు. పండగల అనంతరం జప్తుల పర్వం ఉంటుందని మునిసిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి పేర్కొన్నారు. ఆస్తిపన్ను వసూలు చేపట్టిన సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేశారు. మళ్లీ ఎవరైనా ఆటంకం కలిగిస్తే కేసులు తప్పవని వారు అన్నారు.

# బాల్యవివాహ నిరోధ చట్టం సమాజంలోకి తీసుకోవాలి

**మిర్యాలగూడ మార్చి 18:-( ప్రభాత సూర్య) :** ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధి బండమీదిగూడెం సెక్టార్ తడకమళ్ళ జడ్పిహెచ్ఎస్ లో సిడిపిఓ రేఖల మమత ఆదేశాలతో బుధవారం బేటీ బచావో బేటి పడావో(బిబిబిపి)లో బాల్యవివాహాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, బహుమతులను సర్పంచ్ మేక సైదులు అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వి. హేమదేవి మాట్లాడుతూ ఆడపిల్లలకు 18సంవత్సరాలు నిండకుండా మగపిల్లలకు 21 సంవత్సరాలు నిండకుండా చేసే వివాహం బాల్యవివాహమని అనేక కారణాలతో బాల్యవివాహాలు చేస్తున్నారు తల్లిదండ్రుల కు పిల్లల పైఅభద్రతా భావం, వరకట్నం కారణంగా కట్నం తీసుకొనకుండా పెళ్ళిచేసుకునే మంచి పెళ్ళి సంబంధం వచ్చిందని ఈ విధమైన కారణాలతో పెళ్ళిళ్లు చేస్తున్నారన్నారు. బాల్యవివాహాల వల్ల అనేక నష్టాలు ఉన్నాయి భవిష్యత్తు లో బాలికల ఆరోగ్యాని తీవ్రంగా దెబ్బతీస్తాయి. చిన్నవయసులోనే గర్భధారణ, మాతృ శిశు మరణాలు, ఆరోగ్యసమస్యలు, మానసిక ఒత్తిడి కుటుంబహింసకు దారితీస్తుందని బాల్యవివాహ నిరోధ చట్టం 2006ను సమాజంలోకి తీసుకువెళ్లాలన్నారు. బాలికలు చదువులో మంచి ప్రతిభను కనబరచాలని తల్లితండ్రులలో పిల్లలపై అభద్రత భావం తగ్గించేలా ఆడపిల్లలు ఉండాలని సోషల్ మీడియా ఆడపిల్లలు ఎన్నో మోసాలకు గురవుతున్నరూ తెలిసి తెలియని వయస్సులో



అవతలి వ్యక్తి చెప్పే మాయమాటలను నమ్మి లొంగిపోతున్నారన్నారు. ఇలాంటి నేరాలకు ఆడపిల్లలు దూరంగ ఉండాలని ఎవరైనా తెలియని వ్యక్తి మీ వివరాలు అడిగినట్లయితే వారికీ ఎటువంటి వివరాలు ఇవ్వకుండా 100 కు కాల్ చేయాలనీ ఆడపిల్లల్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత, ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఆడపిల్లలకు ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలున్నాయన్నారు. ఆడపిల్లలు వద్దు అనుకున్న వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రు లలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలో వేయాలన్నారు. అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదన్నారు. టోల్ ఫ్రీ నెంబర్లు 1098 , 100లకు కాల్ చేసి తెలపాలన్నారు. సురక్షిత, అసురక్షిత స్పర్శ గురించి ఆడపిల్లల చదువు, ఆడపిల్లల భద్రత, అక్రమ దత్తత గురించి ,పిల్లలు డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలి అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వి. హేమదేవి, జడ్పిహెచ్ఎస్ తడకమళ్ల ఇంచార్జీ హెడ్ మాస్టర్ వై. అంకిరెడ్డి, టీచర్స్ శ్రీనివాసరెడ్డి, కవిత , శోభారాణి, స్కూల్ స్టాఫ్,అంగన్వాడీ టీచర్స్ ఎస్కె. మెహరున్నిస , ఎండీ. అబెద, ఎం. అంతమ్మ, జి. మాధవి, స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# వేసవికాలం మంచినీటి సమస్య లేకుండా చూడాలి

ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి 18: వేసవిలో మంచి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులు ఏఇ శ్రీనివాస్. డిప్యూటీ ఈఈ పాష. బుధవారం మండల కేంద్రమైన హత్నూర గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నల్లోల్ల ఎల్లయ్య. కార్యదర్శి మజర్అలీ తో కలిసి మంచినీటి సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉంటూ సమయానికి నీటి సరఫరా చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడితే ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాలని సూచించారు. నీటి సరఫరాలో ఏదైనా సమస్యలు ఎదురైతే గ్రామపంచాయతీ నిధుల నుండి బోరు మోటర్లు పైప్ లైన్లు బాగు చేయాలని అవసరమైతే నూతనంగా బోర్లు వేయించి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. మంచినీరు వృధా చెయ్యొద్దని ఈ



విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో. మాజీ వైస్ ఎంపీపీ. పండుగ లక్ష్మి రవికుమార్. మండల మైనార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ మేరాజ్. వార్డు సభ్యులు. నల్లోల్ల నాగేష్. కరోబార్ సాబేర్. తదితరులు ఉన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణకి పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 18(ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ సంస్థాన్ నారాయణపురం విచ్చేసిన సందర్భంగా పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయి కిషోర్, ప్రధాన కార్యదర్శి గర్దాస్ రాఘవేంద్ర,ఏలే నరసింహ, 4వ వార్డ్ నెంబర్ సురపల్లి వెంకటేష్, పత్రిక విలేకర్ సింగం కృష్ణ, గర్దాస్ రంజిత్, సూరపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 18(ప్రభాత సూర్య):** తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ అయిన ఉగాది ప్రజలందరికీ సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాది ప్రతి ఇంట ఆనందం, ఆయురారోగ్యం,



అష్టైశ్వర్యాలు నింపాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిలాగే, ఈ సంవత్సరం కూడా విజయవంతంగా సాగిపోవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీక అని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని కోరారు. ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప సందర్భమని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు కొత్త లక్ష్యాలతో ముందుకు సాగి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట సంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ఉగాది పర్వదిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**మిర్యాలగూడ మార్చి 18:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మండలంలో పూర్తైనా ఇందిరమ్మ ఇళ్లను ఉగాది నుండి గృహప్రవేశం నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఒ ఎం. శేషగిరిశర్మ బుధవారం విలేఖరులకు తెలిపారు. మండలానికి సుమారు 1435 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయినాయన్నారు. వాటిలో 1088 ఇండ్లు నిర్మాణం ప్రారంభించారని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 36 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయినవని వాటిని ఉగాది పండుగ నుండి గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మూడు రోజులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు . మండలంశ్రీశీ 643 ఇండ్లు స్లాబ్ వేసి గోడల నిర్మాణం పూర్తి అయినవన్నారు. 184 బేస్ మెంట్ పూర్తి అయినవి వాటిలో చివరి దశలో నిర్మాణం ఉన్న వాటిని ఉగాది పండుగ దినం సందర్భంగా ఉగాది రోజున అతని రెండు మూడు రోజుల్లో సామూహిక గృహప్రవేశం చేనున్నట్టు తెలిపారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు లబ్దిదారులను ఉత్సాహ పర్చేందుకు కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.

## కాంగ్రెస్ ఆరుగ్యారంటీల అమలు కై బిజెపి నిరసన కార్యక్రమం...

### డిప్యూటి కలెక్టరు మరియు తహసీల్దార్ కు మెమొరడం.....



శేరిలింగంపల్లి ప్రభాత ంబతీఖ్రి : రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అవ్వడంతో తక్షణమే అమలు చేయాలి అని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపు మేరకు బీజేపీ శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ నేతృత్వంలో శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్లలో నిరసనలు తెలియచేసి డిప్యూటి కలెక్టరు మరియు తహసీల్దారు కు మెమోరాండాలు ఇవ్వడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో మదీనాగూడ డివిజన్ నుండి బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్త్ మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# గోపి నగర్ బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడాలని డిప్యూటీ కలెక్టర్‌కు వినతి పత్రం..

## బిసి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ..



**శేరిలింగంపల్లి ( ప్రభాత సూర్య):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో భూ కబ్జాలు కాకుండా కాపాడాలని బీసీ హాస్టల్ స్థలాన్ని,ప్రభుత్వ భూమిని కాపాడి ప్రహరీ గోడను నిర్మాణం చేయాలని మెమోరాండం సమర్పించిన బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు. శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ ఎమ్మార్వో కి ప్రభుత్వ స్థలాలు ముఖ్యంగా బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని మెమోరాండం సమర్పించటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ ఎంఆర్ఓ కి విన్నవిస్తూ ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడి ప్రహరీ గోడలు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి పత్రం సమర్పించడం జరిగింది. గోపినగర్ లోని బీసీ హాస్టల్ ప్రాంగణం ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేయటానికి ప్రయత్నం జరిగిందని ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరడం జరిగింది . కళ్యాణమండపం పేదలకు నిర్మించడానికి కార్పొరేటర్, ఎమ్మెల్యే లు కూడా హామీ ఇవ్వడం జరిగింది. కళ్యాణమండపం ఫంక్షన్ హాల్ పేదలకు అనుకూలంగా ఉంటుందని విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది ముఖ్యంగా అంబేద్కర్ భవనం బీసీ హాస్టల్ మద్యన పక్కన ఖాళీ స్థలం ఉంది కమిటీ హాల్ కళ్యాణమండపం గురించి శాంక్షన్ అయినట్టు కూడా ఎమ్మెల్యే ద్వారా తెలిసింది దయచేసి ప్రహరీ గోడ నిర్మాణం చేసి ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా కాపాడాలని మెమరండంలో విజ్ఞప్తి చేయడం జరిగింది. పక్కనే స్కూల్ కూడా ఉంది ఆ స్కూల్లో పదవ తరగతి వరకు విస్తరిస్తే స్థలం కూడా అవసరం అవుతుంది. ప్రభుత్వ స్థలాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్కడ కబ్జా కాకుండా కాపాడాలని పదేపదే తమరితో విన్నవించుకుంటున్నామని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షులు బట్టు రాజు, ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ చారి, రవీంద్ర చారి, సుభాష్ ,రవి చారి సతీష్ చారి పాల్గొనడం జరిగింది .

# అక్రమంగా తొలగింపులకు సహకరించాలి.. మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్....

.ఆలేరు మార్చి 18 ప్రభాత సూర్య: ఆలేరు మున్సిపాలిటీలో హాచీ గార్డెన్ లో మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆలేరు పట్టణంలోని వ్యాపారులతో సమావేశం నిర్వహించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా వ్యాపారస్తులు మాట్లాడుతూ రోడ్డుపై వాహనదారులకు ,పాదచరులకు అడ్డుగా ఉన్న ఆక్రమణలను తొలగించడానికి తామందరం సహకరిస్తామని తెలిపారు. రోడ్డుపై వర్షపు నీరు నిలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని, మెయిన్ రోడ్డు పై దుమ్ము ,ధూళి రాకుండా చేయించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ అలాగే మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వ్యాపారస్తులు కోరిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వ్యాపారస్తులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మరియు ఆక్రమణల తొలగింపు కార్యక్రమానికి సహకరించాలని, మరియు ఇతర సమస్యలు సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్స్ బీజని కళ్యాణి మధు,పాకాల మౌనిక హరీష్, యాట శివ, మేనేజర్ జగన్ మోహన్, ఇంచార్జ్ ఎస్. ఐ. నా. స్వామి, మరియు పట్టణ వ్యాపారస్తులు, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## రంజాన్ పండుగను ముస్లింలు సోదర భావంతో జరుపు కోవాలి



**మిర్యాలగూడ మార్చి 18:-( ప్రభాత సూర్య ) :** ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. బుధవారం ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంకు రంజాన్ తోహ్ఫాలు ఆయా మండలాలోని మస్జిద్ కమిటీలకు అర్హులైన ముస్లిం పేదలకు అందజేసేందుకు పంపిణి చేశామన్నారు. మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ సోదరులకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కుల మతాలకు అతీతంగా అందరం సోదర భావంతో మెలుగుతూ ఐకమత్యాన్ని సమాజానికి ఒక సందేశంగా పంపాలన్నారు.ఎమ్మెల్యే బిఎల్ఆర్ మిర్యాలగూడ పట్టణంలో ఏడుగురు మైనారిటీలకు కౌన్సిలర్స్ గా అవకాశం కల్పించారన్నారు. రూ.40 లక్షలతో బంగారు గడ్డలోని ఈద్గా నందు సీసీ ప్లాట్ ఫామ్, రూ.70 లక్షల వ్యయంతో అవంతిపురం ఈద్గాలో సీసీ ప్లాట్ ఫామ్ నిర్మించామన్నారు. రూ.5 లక్షలతో పట్టణంలోని చిన్న మస్జిద్, పెద్ద మస్జిద్ ల వద్ద హై మాస్ట్ లైట్స్ ఏర్పాటు చేశారన్నారు. బంగారుగడ్డ ఈద్గా చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి అంచనా వేయడం జరిగిందన్నారు.ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ముందుంటుందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, తహసీల్దార్ పి.శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు డి. స్కైల్యాబ్ నాయక్, కౌన్సిలర్లు ఎండి. అయూబ్, ఎండి.హామీదుద్దీన్ మొయిజ్, ఎంఎ.సలీం, ఎండి.ఫారుక్, ఎండి.ఇమ్రాన్, మౌలానా మగ్దుం, మౌలానా వలియుల్లా, ముఫ్తి ఇమ్రాన్, మస్జిద్ కమిటీ హాఫిజుద్దీన్, మహబూబ్అలీ, కాంగ్రెస్ నాయకులు అజహర్, ఆరిఫ్ లు పాల్గొన్నారు.



## మాడుగుల పల్లి మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు : నల్లమోతు సిద్దార్థ



**ప్రభాత సూర్య మాడుగుల పల్లి( మర్చి 18)ప్రతినిధి :** మాడుగుల పల్లి మండల ప్రజలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పర్వదినం అని ఆయన పేర్కొన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. చెట్లు పచ్చగా చిగురిస్తూ, ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని, అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలని కోరుకున్నారు. రైతన్నలు, సబ్బండ వర్గాల సంక్షేమం దిశగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టి, ప్రజల జీవితాల్లో మరింతగా గుణాత్మక మార్పును తీసుకురావాలని ఆశించారు. ఉగాది పచ్చడి మాదిరి, జీవితంలో షడ్రుచులను ఆస్వాదిస్తూ ప్రతీ సందర్భాన్ని వివేచనతో ఎదుర్కోవడం ద్వారానే మంచి చెడులు అర్థమై జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని నల్లమోతు సిద్దార్థ తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో సాగునీరు తాగునీరు పుష్కలంగా లభించి, సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని నల్లమోతు సిద్దార్థ ఆకాంక్షించారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 19(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ లో కళ్యాణ చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై లబ్ధిదారులకు ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు అంతటి -దివ్య, ఏనుగు సంతోష, బోయిని నవ్య, చిలువేరు నాగమణి, చిలువేరు పూజ, చిలువేరు విజెత, ముగుదాల నవ్య, సోలాపురం శైలజ, వంగరి ప్రశాంతి, ఎర్రోళ్ల సిరి చందన, ఉప్పర గోని మానస, పందుల దీప్తి, నిదుర గాయత్రి చిలువేరు ప్రశాంతి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు సర్పంచ్ , ఎమ్మార్వో చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచిత సీట్లు భర్తీ చేయాలి: విద్యా నిర్వీజ్ఞ ఫౌండేషన్



**చిట్యాల, మార్చి 18(ప్రభాత సూర్య):** ప్రైవేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం ( ఆర్టిఈ -2009) సెక్షన్ 12(1)(సి ) ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ విద్యా నిర్వీజ్ఞ ఫౌండేషన్ అధ్యక్షులు బోల్గురి ముకేష్ చిట్యాల మండల విద్యాశాఖ అధికారి కి బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ, సుప్రీం కోర్టు ఇటీవల 2026 ఐఎన్ఎస్ఈ 56 తీర్పులో పేర్కొన్న విధంగా 25% ఉచిత సీట్ల కేటాయింపును ఒక 'నేషనల్ మిషన్' గా పరిగణించాలని కోరారు. 6 నుండి 14 ఏళ్ల లోపు పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందడం వారి రాజ్యాంగబద్ధమైన హక్కు అని గుర్తు చేశారు.

**వినతిపత్రంలోని ముఖ్యాంశాలు:**

- పారదర్శకత: మండలంలోని ప్రతి ప్రైవేట్ పాఠశాల తమ వద్ద ఉన్న మొత్తం సీట్లు, 25% కోటా వివరాలను బహిరంగంగా నోటీసు బోర్డులపై ప్రదర్శించేలా ఉత్తర్వులు జారీ చేయాలి.
- ఫీజుల వసూలుపై నిషేధం: ఎంపికైన విద్యార్థుల నుండి అడ్మిషన్, ట్యూషన్, యూనిఫాం లేదా పుస్తకాల కోసం ఎలాంటి నిధులు వసూలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.
- అవగాహన కార్యక్రమాలు: గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యత కలిగిన తల్లిదండ్రులకు ఈ పథకంపై అవగాహన కల్పించేందుకు మండల విద్యాశాఖ ప్రత్యేక హెల్ప్-డెస్క్ ఏర్పాటు చేయాలి.
- పై తరగతుల్లో ప్రవేశం: సుప్రీం కోర్టు సూచనల ప్రకారం, కేవలం ఒకటో తరగతికే పరిమితం కాకుండా 2 నుండి 5వ తరగతి వరకు ఉన్న ఖాళీలలో కూడా అర్హులైన పేద విద్యార్థులకు అవకాశం కల్పించాలి.
- ఏప్రిల్ 30 లోపు మండల స్థాయి కార్యాచరణ నివేదికను విడుదల చేసి, వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని విద్యా దీక్ష ఫౌండేషన్ డిమాండ్ చేసింది. ఈ లక్ష్య సాధనలో విద్యాశాఖకు క్షేత్రస్థాయిలో పూర్తి సహకారం అందిస్తామని వారు స్పష్టం చేశారు.
- ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు చరణ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ దోమలపల్లి గోపి పాల్గొన్నారు.

## గణపురం ఆనకట్టకు వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి :నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి 18: నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మా రెడ్డి ఈ రోజు అసెంబ్లీలో రైతుల సమస్యలపై మాట్లాడుతూ ఘనపురం ఆనకట్టు ఆయకట్టు పరిధిలో ఉన్న పంటలు ప్రస్తుతం చివరి దశలో ఉండగా, నీటి కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సింగూరు ప్రాజెక్ట్ నుండి ఘనపూర్ ఆనకట్టకు సుమారు 0.3 టీఎంసీ నీటిని విడుదల చేస్తే, దాదాపు లక్ష ఎకరాల్లో ఉన్న పంటలను కాపాడవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిని అసెంబ్లీలో కోరుతూ, ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల పంటలను రక్షించేందుకు అవసరమైన నీటిని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొనిరంజాన్ కిట్లు పంపిణీ చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 18(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మహాబూబియా మసీద్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ముస్లింలకు రంజాన్ కిట్లను ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం సర్పంచ్ లోడే రఘు, గుడ్డి మల్కాపురం సర్పంచ్ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మందుగుల బాలకృష్ణ, ముద్దంగుల నరసింహ, ధనరాజ్ గౌడ్, వార్డ్ మెంబర్లు సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, నీళ్ల అనిత శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, బాలగోని మల్లేష్, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఆసం, రహీమ్ షరీఫ్, మొహమ్మద్ హర్షద్, మూసాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుమర్తి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు





**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (మార్చి 18) ప్రతినిధి :** మాడుగుల పల్లి మండలం చిరుమర్తి కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు స్థానిక మసీదులోఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది ముస్లింలు అతి పవిత్రంగా చేసుకునే రంజాన్ పండుగ రోజుల్లో ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు చిరుమర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లోజు ప్రసాద్ ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం ప్రముఖులు ఎం ఏ రహీం జహంగీర్ ముంతాజ్ అల్లా ప్రకాష్ అఖిల్ గఫార్ నాగుల్ పాషా ఎస్కే లతి బాబా జానీ సలీం ఏమి జబ్బార్ బిట్టు బాబు ఇతర ముస్లిం సోదరులు పలువురు కాంగ్రెస్ నాయకులు వల్లోజు ప్రసాదు రామ్ రెడ్డి నామ లక్ష్మయ్య తాళ్లపల్లి సత్యనారాయణ అకిటి శేఖర్ అనుముల సురేష్ పతాని నాగరాజు నామ పిచ్చయ్య నక్కల దుర్గయ్య కొండ రమణయ్య ప్రవీణ్ పాల్గొన్నారు

## అమావాస్య సందర్భంగా మార్కండేయ నగర్‌లో శ్రీ పోచమ్మ దేవాలయంలో ఘనంగా అన్న వితరణ కార్యక్రమం



**గండిపేట్ : సూర్యా ప్రతినిధి:** అమావాస్య సందర్భంగా అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో ఉన్న శ్రీ పోచమ్మ దేవాల యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వ హించారు . ఈ సందర్భంగా తెల్లవారుజామున నుంచే దేవాలయంలో భక్తుల రద్దీ నెలకొని, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.పూజా కార్యక్రమాల అనంతరం సాయంకాలం సమయంలో దేవాలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో అమావాస్య అన్న వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారి దర్శనం అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల కోసం సముచితంగా ఏర్పాట్లు చేసి, శుభ్రతతో, క్రమబద్ధంగా అన్నదానం నిర్వహించడం విశేషంగా నిలిచింది. దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి అమావాస్య సందర్భంగా ఈ అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. భక్తులకు సేవ చేయడం, ఆకలితో ఉన్నవారికి అన్నం అందించడం ఎంతో పుణ్యకార్యమని, ఈ సేవా కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు విడెం రమేష్, కోట శ్యాం కుమార్,భాస కృష్ణ, కైరం కొండ శంకర్, కోట పవన్ కుమార్, శిరందాస్ నరేందర్, భూసం భానుచందర్, గంజి విజయ్, ఉడుత సురేష్, రాఘవేందర్, స్థానిక ప్రజలు, యువత, మహిళలు, దేవాలయ కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం మీద అమావాస్య పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఈ పూజలు, అన్న వితరణ కార్యక్రమం భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సేవా భావాన్ని చాటిచెప్పింది అని తెలిపారు.....

### మలకపేట యశోద బహుళ వైద్య నిపుణుల చికిత్సతో

# యువతికి పునరజన్మ

**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణం బుధవారం యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్ పేట్ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జనరల్ ఫిజిషియన్ డాక్టర్ గుత్తా శశిధర్ రెడ్డి పర్యవేక్షణలో వైద్య బృందం చేపట్టిన చికిత్స వివరాలు తెలిపారు. ఇటీవల ఒక ఘటనలో 28 ఏళ్ల మహిళా సుమారు 10–15 మిల్లీలీటర్ల పారా క్వాట్ విష పదార్థాన్ని సేవించినట్లు సమాచార మేరకు ఆమెను మొదట స్థానిక ఆసుపత్రికి తరలించగా అక్కడ గ్యాస్టిక్ లావేజ్ చేసి ఒకసారి హీమో పర్ఫ్యూషన్ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం ఆమెను యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలక్ పేట కు తరలించారు. అక్కడ జనరల్ మెడిసిన్, నేప్రాలజీ, గ్యాస్ట్రోఎంటలజీ, మరియు పల్మనాలజీ నిపుణుల బృందం సమన్వయంతో ఆమెకు అత్యవసర చికిత్స ప్రారంభించారు. ఆసుపత్రిలో చేర్చిన తర్వాత వివరనాత్మక వైద్య పరీక్షలో ఆమెకు తీవ్రమైన కిడ్నీ దెబ్బ తినడం తో పాటు జీర్ణాశయ శేష్మక పోర దెబ్బతిన్నట్లు గుర్తించారు. గ్యాస్ టోటంరంటాలజి నిపుణుల సూచన మేరకు చేసిన యు ఫర్ జి ఎండోస్కోపీ పరీక్షలో ఈరోసివ్ గ్యాస్ట్రిస్ మరియు గ్రేట్ డి ఈసో పగటిస్ ఉన్నట్లు తేలింది. ఇది విషపూరితం కారణంగా కడుపు మరియు ఆహారనాలంలో తీవ్రమైన వాపు ఏర్పడినట్లు సూచిస్తుంది. ల్యాబ్ పరీక్షలో వైట్ బ్లడ్ సెల్స్ పెరగడం మరియు కిడ్నీ పనితీరు క్రమంగా తగ్గడం గమనించారు. యూరిన్ డయాతియోనైట్ పరీక్ష పాజిటివ్ రావడంతో పారాక్వాట్ విషపూరిత నిర్ధారణ అయింది. ఈ సమయంలో చికిత్స కొరకు పలువురు నిపుణుల సూచనలు తీసుకున్నారు. డాక్టర్ జి సుధాకర్ సీనియర్ కన్సల్టెంట్ నేఫ్రాలజిస్ట్,




డాక్టర్ కిషన్ నున్న వాత కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజి, హేపటాలజిస్ట్. డాక్టర్ ఉగందర్ బట్టు ఇంటర్నేషనల్ పల్మనాలజిస్ట్, వీరి ఆధ్వర్యంలో ఎడమ ఎడమ ఊపిరితిత్తుల దిగువ భాగంలో స్వల్ప ఫ్లూరల్ అఫీషియల్ మరియు అటేలా కాస్టిస్ కనిపించడంతో ఊపిరితిత్తుల సంరక్షణ చికిత్స అందించారు. చికిత్స కు రోగిక్రమంగా స్పందించి కిడ్నీ పనితీరు మెరుగుపడుతూ రావడంతో పాటు హెపటైటిస్ లక్షణాలు కూడా తగ్గాయి. ఆమెకు సాఫ్ట్ డైట్ ఇవ్వగా బాగా సహకరించింది. రైల్స్ ట్యూబ్ మరియు పోలీస్ క్యాథేటర్ తొలగించారు. క్రమంగా ఆమె శారీరకంగా కోలుకొని స్వయంగా నడిచే స్థితికి వచ్చింది పరిస్థితి మెరుగుపడంతో అవసరమైన మందులు మరియు ఫాలో అప్ప సూచనలతో కుటుంబ సభ్యుల అభ్యర్థుల మేరకు డిశ్చార్జ్ చేశారు. డిచ్చాడు సమయంలో రోగి ఆరోగ్యంగా స్థిరంగా ఉంది ఆమె సాధారణంగా ఆహారం తీసుకుంటూ కిడ్నీ మరియు కాలేయం పనితీరు మెరుగుపడుతున్నట్లు వైద్యులు తెలిపారు తదుపరి ఫాలోఅప్ కోసం రక్త పరీక్షలు ఏబీజీ మరియు చాతి ఎక్స్రే చేయించుకోవాలని సూచించారు యశోద ఆసుపత్రి యజమైన స్పందన ఈ కేసు అత్యంత ప్రమాదకరమైన పారాక్వాట్ విషప్రయోగాలను సమర్థంగా నిర్వహించడంలో మలక్పేట యశోద స్వరూప స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉన్న ఆధునిక క్రిటికల్ కేర్ సదుపాయాలు మరియు మల్టీ డిసిప్లినర్ వైద్యుల నైపుణ్యం మరోసారి వెలడయ్యాయి. విష ప్రయోగం వంటి అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన నిర్ధారణ మరియు డయాలసిస్ వంటి ఆధునిక చికిత్సలు అలాగే జెండాల్ మెడిసిన్ నేఫ్రాలజీ గ్యాస్ట్రోఎంటలజీ మరియు పలమనాలజీ నిపుణుల సమయంతో అందించిన వైద్య సేవలు రోగిని ప్రాణాయామం నుంచి కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి అని యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలక్పేట హైదరాబాద్ డైరెక్టర్ గోరుకంటి పవన్ యూనిట్ కే శ్రీనివాసరెడ్డి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తెలిపారు

## ఘనంగా వెదురు హస్తకళా తయారీ శిక్షణ కార్యక్రమం నిర్వహణ

**పటాన్చెరు, మార్చి 18, ప్రభాత సూర్య:** మండలంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, సురక్ష సేవా సంఘం సౌజన్యంతో వెదురు హస్తకళా తయారీ శిక్షణ కార్యక్రమం భారతి నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం చివరి రోజు ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిక్కర గోపీ శంకర్ యాదవ్, పటాన్చెరు నియోజకవర్గ పాస్టర్ల అధ్యక్షుడు ప్రశాంత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ మహిళలకు వెదురు హస్తకళా తయారీ విధానం, పర్యావరణ హిత దీపపు షెడ్ తయారీపై ప్రాయోగిక శిక్షణ అందించారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పొందడంతో పాటు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ముందుకు



సాగాలని నిర్వాహకులు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న మహిళలు కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇటువంటి కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన నిర్వాహకులు, శిక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నేహలత, సంగారెడ్డి జిల్లా సురక్ష సేవా సంఘం ఇంచార్జి ఆరతి, వైడీసీ ఇంచార్జి తులసి పాల్గొన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి గ్రామీణ మహిళల అభివృద్ధికి కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ఐవీఎఫ్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో ఫలహారం పంపిణీ

**ఆలేరు, మార్చి18(ప్రభ త సూర్య):** అమావాస్య పర్వదినం పురస్కరించుకొని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని సిహెచ్సి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వైద్య సిబ్బందికి ఫలహారం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఐవీఎఫ్ ఆధ్వర్యంల అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా ఐవీఎఫ్ అధ్యక్షుడు సారాబు సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో పాటు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఉదయం ఫలహారం అందజేశారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంగపల్లి ఆంజనేయస్వామి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, తోట ప్రశాంత్, జిల్లా యువజన నాయకులు పడకంటి సందీప్, బచ్చు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 25 లోపు రైతు భరోసా దరఖాస్తు చేసుకోవాలి: ఏఈఓ శివకుమార్



**ఆలేరు, మార్18 ప్రభ సూర్య):** ఆలేరు మండలం కొలనుపాక రెవెన్యూ గ్రామ పరిధిలో కొత్తగా భూమి నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వ్యవసాయ విస్తరణ అధికారి తెలిపారు. 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు భూమి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న రైతులు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. ఇప్పటికే పట్టాదారు పాస్ పుస్తకాలు పొందినప్పటికీ ఇప్పటివరకు రైతు భరోసాకు దరఖాస్తు చేయని రైతులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. దరఖాస్తుల సమర్పణకు ఈ నెల 25వ తేదీ చివరి తేదీగా నిర్ణయించబడినందున రైతులు గడువు ముగియకముందే తమ దరఖాస్తులను కొలనుపాక రైతు వేదికలో సమర్పించాలని సూచించారు. రైతు భరోసాకు దరఖాస్తు చేసుకునే రైతులు రైతు భరోసా దరఖాస్తు ఫారం, భూమి పాస్ బుక్ జిరాక్స్ లేదా తహసీల్దార్ డిజిటల్ సంతకం ఉన్న పత్రం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ ప్రతులను జతచేయాల్సి ఉంటుందన్నారు. గతంలో రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. అయితే బ్యాంకు ఖాతా మార్పు అవసరమైతే కొత్త దరఖాస్తు ఫారం నింపి సమర్పించవచ్చన్నారు.రైతులు చివరి తేదీకి ముందే దరఖాస్తు చేసుకుని పథకం లబ్ధిని పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారి విజ్ఞప్తి చేశారు.

## అత్తాపూర్ సర్కిల్‌లో పారిశుద్ధ్యంపై జోనల్ కమిషనర్

# ఆకస్మిక పర్యటన-కఠిన ఆదేశాలు



**గండిపేట్ : సూర్య ప్రతినిధి:** రాజేంద్ర నగర్ జోన్ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్‌లో పారిశుద్ధ్య పరిస్థితులను సమీక్షించేందుకు జోనల్ కమిషనర్ మండా మకరందు, ఐఏఎస్ పర్యటించారు. ఈ పర్యటనలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య , డీఈఈ తిరుపతి , ఏఈఈ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) ఆశిష్ తివారి మరియు ఇతర పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పరిధిలోని ముఖ్య ప్రాంతాలను పరిశీలిస్తూ, అక్కడ జరుగుతున్న పారిశుద్ధ్య పనులను జోనల్ కమిషనర్ సమీక్షించారు. ప్రతిరోజూ ఎలాంటి విరామం లేకుండా క్రమం తప్పకుండా వీధి ఊడ్చివేత మరియు ఇతర పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా పీవీఎన్ఆర్ ఫ్లైఓవర్‌పై పరిశుభ్రతను కచ్చితంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు ప్రత్యేక సూచనలు ఇచ్చారు. ప్రధాన రహదారుల వెంట పేరుకుపోయిన నిర్మాణ మరియు కూల్చివేత (సిడిడి) వ్యర్థాలను తక్షణమే తొలగించాలని ఆయన ఆదేశించారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు రవాణా సౌలభ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పారిశుద్ధ్య పనులపై పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని, ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు పెంచాలని, సిబ్బంది బాధ్యతా యుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచుతూ, పబ్లిక్ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అత్తాపూర్ సర్కిల్‌ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని జోనల్ కమిషనర్ పేర్కొంటూ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## ముస్లిం సోదరుల సమస్యకు వెంటనే స్పందించిన నిరుడు శేఖర్ ముదిరాజ్

## దర్గా కలీజ్ ఖాన్ అండర్‌పాస్ రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు





**గండిపేట్ : సూర్య ప్రతినిధి:** కిస్మత్‌పూర్ 122 డివిజన్ పరిధిలోని దర్గా కలీజ్ ఖాన్ -- హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్ అండర్‌పాస్ వద్ద రహదారి గుంతలమయంగా మారి తీవ్రంగా దెబ్బతింది. ఈ మార్గం ద్వారా ముస్లిం సోదరులు స్మశానవాటికకు వెళ్లాల్సి ఉండటంతో, వర్షపు నీరు, బురద, గుంతల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలియజేశారు. ఈ సమస్యను గుర్తించిన కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ గారు వెంటనే స్పందించి స్వంత ఖర్చులతో రహదారిపై కంకర పోసి తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. దీంతో స్మశానవాటికకు వెళ్లే ప్రజలకు తక్షణ ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులు మాట్లాడుతూ, తమ సమస్యను వెంటనే పరిష్కరించిన శేఖర్ ముదిరాజ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం నాయకులు మహ్మద్ షనవాజ్, మాజీ వార్డు మెంబర్ శాదత్ బేగ్, నాయకులు సాయి యాదవ్, ప్రేమ్ కుమార్, ఈగ లక్ష్మణ్, అరుణ్ గంగని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

### పదవ వార్డు కౌన్సిలర్ దేప రమ్య రాజు



**చౌటుప్పల్,మార్చి 18, ప్రభాత సూర్య :** తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ అయిన ఉగాది ప్రజలందరికీ చౌటుప్పల్ 10వ వార్డు కౌన్సిలర్ దేప రమ్య రాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాది ప్రతి ఇంట ఆనందం, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు నింపాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిలాగే, ఈ సంవత్సరం కూడా విజయవంతంగా సాగిపోవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీక అని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని కోరారు. ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప సందర్భమని అన్నారు. ప్రజల సహకారంతో 10వ వార్డును మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు కొత్త లక్ష్యాలతో ముందుకు సాగి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట సంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ మరోసారి ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



## మణికొండ శివపురి కాలనీలో ట్రాఫిక్ సమస్యపై ఆర్.టి.ఏ కార్యాలయం తరలింపుకు నిరసన

**గండిపేట్ : సూర్యప్రతినిధి:** మణికొండ పరిధిలోని శివపురి కాలనీ ప్రధాన రహదారి కూడలిలో ఏర్పాటు చేసిన ఆర్.టి.ఏ కార్యాలయం కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్యలు నెలకొన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పాఠశాల విద్యార్థులు రోజువారీగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా "ఆర్.టి.ఏ ఆఫీసు తరలించాలి", "మా కాలనీ మాకు ముద్దు -- ఆఫీసు ఇక్కడ వద్దు", "వీ వాంట్ జస్టిస్" వంటి నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ వెల్లడించారు. అనంతరం ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ సదానంద్‌ను కలిసి సమస్యను వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించి రేపటి నుండి అదనపు సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక ప్రజలతో పాటు కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, జైరామ్, కిరణ్, భాను చందర్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకురాళ్లు విజయలక్ష్మి, షకీలా రెడ్డి, శ్యామలెట్ రేఖ, మంజుల, దేవిప్రియ కూడా పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన సీఈవో శోభారాణి

**ఆలేరు, మార్చి18(ప్రభ తా సూర్య):** ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని బుధవారం సీఈవో శోభరాణి సందర్శించారు. ఈ సందర్భంగా మండల అధికారులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశమై కార్యాలయ రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఈవో, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై, జరుగుతున్న పనుల పురోగతి, పర్యవేక్షణ విధానం గురించి సమీక్షించారు. పనుల అమలు మరింత సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కొలనుపాక గ్రామాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించిన సీఈవో, గ్రామ నర్సరీ, కమ్యూనిటీ శానిటరీ టాయిలెట్ నిర్మాణ పనులు, సీసీ రోడ్ నిర్మాణాన్ని పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, సూపరింటెండెంట్ హరితదేవి, ఏపీఓ అరుణకుమారి, ఈసీ వై. రామచంద్రయ్య చారి, టిఏ మానస, సీఓ సరళతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కొలనుపాక గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న- 29వ డివిజన్ ఖాజా సమీద్దీన్ కార్పొరేటర్

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణం తెలంగాణ ప్రభుత్వం చేసిన స్టార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో 29వ డివిజన్ ఖాజా సమీద్దీన్ కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లా దయతో అందరూ సుఖ,సంతోషాలతో పాడిపశు సంపదలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లందేవిచెరువు గ్రామ ప్రజలకు ఉగాదిం శుభాకాంక్షలు: సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్



**సంస్థాన్ నారాయణపురం ,మార్చి 18, (ప్రభాత సూర్య):** తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ అయిన ఉగాది ప్రజలందరికీ అల్లందేవి చెరువు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాది ప్రతి ఇంట ఆనందం, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు నింపాలని ఆకాంక్షించారు. ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీక అని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని కోరారు. ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప సందర్భమని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు కొత్త లక్ష్యాలతో ముందుకు సాగి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని అన్నారు. ప్రతి ఇంట సంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్యవైశులలకు ఘన సన్మానం -- ఉగాది పంచాంగాల పంపిణీ

### వంగపల్లి అంజయ్య స్వామి శుభాకాంక్షలు








**ఆలేరు, మార్చి 18 (ప్రభాత సూర్య):** ఉగాది పండుగ సందర్భంగా ఆలేరు పట్టణంలో ఆర్యవైశ్యులు బజ్జురి రవీందర్, సముద్రాల ఐడియా శ్రీనివాస్, బెల్దే కాశీనాథ్, సముద్రాల రవి, సారభూ కృష్ణమూర్తి, రాజేశ్వర్ వారికి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ధార్మిక పరిషత్ చైర్మన్, డాక్టర్ వంగపల్లి అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆర్యవైశులను శాలువాలతో సత్కరించి, ఉగాది పంచాంగాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినం ప్రతి కుటుంబంలో సంతోషం, శ్రేయస్సు, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ సమాజం వ్యాపార, సేవా రంగాల్లో ముందుండి సమాజ అభివృద్ధికి చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. భవిష్యత్తులో కూడా సమాజానికి మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఉగాది పండుగ కొత్త ఆరంభాలకు సంకేతమని, ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్థానిక నాయకులు, ఆర్యవైశ సంఘ సభ్యులు పాల్గొని ఉత్సాహంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

## బాక్స్ ఆఫీసును షేక్ చేస్తున్ ధురంధర్ 2

రణవీర్ సింగ్, ఆదిత్య ధర్ కాంబినేషన్లో వస్తున్న భారీ స్పై థ్రిల్లర్ 'ధురంధర్ 2: ద రివెంజ్' బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే ?130 కోట్లు వసూలు చేసి రికార్డు సృష్టించింది. ఈ సినిమా క్రేజ్ సరిహద్దులు దాటి పాకిస్థాన్లోని 'ల్యారీ' ప్రాంతానికి కూడా పాకింది. అక్కడి యువత రణవీర్ సింగ్ను "పవర్హౌస్" అని కొనియాడుతూ సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ చేస్తున్నారు. ఇండియన్ సినిమా బాక్సాఫీస్ వద్ద ప్రస్తుతం ఎక్కడ చూసినా ' ధురంధర్ 2 : ది రివెంజ్' పేరే వినిపిస్తోంది ఫస్ట్ పార్ట్ సృష్టించిన సంచలనంతో ఈ సీక్వెల్పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సినిమా విడుదలకు ముందే సరిహద్దులు దాటి పాకిస్థాన్లో కూడా ఈ సినిమా మానియా స్పష్టంగా కనిపిస్తోంది. భారత్-పాక్ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు ఎలా ఉన్నా, భారతీయ సినిమాల పట్ల అక్కడి అభిమానం తగ్గలేదని ఈ చిత్రానికి వస్తున్న స్పందన నిరూపిస్తోంది. ముఖ్యంగా పాకిస్థాన్లోని కరాచీ నగరం, ఒకప్పుడు గ్యాంగ్స్టర్లకు అడ్డాగా ఉన్న 'ల్యారీ' (ాఝతీఱ) ప్రాంతం నుండి వచ్చిన ఒక వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది.

## రాజేంద్రనగర్ డిపో వద్ద సిఐటియు ఆధ్వర్యంలో
# విద్యుత్ బస్సుల విధానంపై కార్మికుల నిరసన





**గండిపేట్ : సూర్య ప్రతినిధి:** స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సులను ఆర్టీసీలకు ఇవ్వాలనే డిమాండ్‌తో రాజేంద్రనగర్ బస్సు డిపో ముందు బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిమాండ్లతో కూడిన బ్యానర్‌పై కార్మికుల సంతకాలను సేకరించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. కృష్ణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ప్రైవేట్ కార్పొరేటర్లకు కాకుండా ఆర్టీసీలు స్వయంగా బస్సులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ విద్యుత్ బస్సులు ప్రవేశిస్తే కార్మికులు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్ రీజియన్‌లో ఇప్పటికే నడుస్తున్న ఎలక్ట్రిక్ బస్సుల కారణంగా మెకానికులు మిగులుగా మారారని, వారికి డ్రైవర్లు, కండక్టర్లుగా అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. కార్మికులకు రావాల్సిన 2021--2025 వేతన సవరణను వెంటనే అమలు చేయాలని, 2017 వేతన సవరణకు సంబంధించిన అలవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, ఆర్టీసీలో యూనియన్లపై ఉన్న ఆంక్షలను ఎత్తివేసి కార్యకలాపాలకు అనుమతి ఇవ్వాలని కోరారు. కార్మికులు అధిక పని భారంతో ఇబ్బందులు పడుతున్నందున శాస్త్రీయ సర్వే చేసి సరైన రన్నింగ్ టైమ్ ఇవ్వాలని, వేధింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం. సూర్య, బి. అగ్రయ్య, ఎన్. పాపయ్య, బి. వెంకటయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్యానర్‌పై సంతకాలు చేసి తమ మద్దతును తెలిపారు.



## 22-ఏ, పోట్ చట్టాల రద్దు చేయాలంటూ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**ఆలేరు,మార్చి18 (ప్రభ త సూర్య):** పేదల ఇల్లు, రైతుల వ్యవసాయ భూములను 22 ఏ, పోట్ పరిధిలోకి తెస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలను రద్దు చేయాలంటూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి ఆలేరు పట్టణం, మండల పరిధిలో ఉన్న పేద ప్రజల ఇళ్ల స్థలాలు, భూముల సమస్యలపై వినతిపత్రం అందజేస్తూ ఆలేరు పట్టణం, మండల పరిధిలో సుమారు 1600 మంది పేదల ఇళ్ల స్థలాలు, భూములను రిజిస్ట్రేషన్ యాక్ట్ , 1908 సెక్షన్ 22–ఎ, ప్రొటెక్టెడ్ తెనాన్సీ యాక్ట్ , 1977 పేరుతో ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పోట్ చట్టాన్ని రద్దు చేసి, భూములను రెగ్యులర్ చేయాలని, పేదలకు న్యాయం చేయాలని వారు కోరారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపక నాగరాజు, మాజీ ఎంపిటిసి రాం నర్సయ్య, 1వ వార్డు కౌన్సిలర్ కొమ్మల మౌనిక హరీశ్, 3వ వార్డు కౌన్సిలర్ యాట శివ, 4వ వార్డు కౌన్సిలర్ బీజని కళ్యాణి మధు, ఎండీ ఫయాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

### ఆకట్టుకున్న అగ్నిమాపక శాఖ ప్రదర్శన




**ఆలేరు మార్చి 18(ప్రభాత సూర్య):** ఆలేరు మండలం టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో అప్రమత్తత పెంపొందించడం, ప్రమాద సమయాల్లో సరైన నిర్ణయాలు తీసుకునే విధంగా మార్గదర్శనం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, వాటిని ముందుగానే ఎలా నివారించాలి, ప్రమాదం జరిగినప్పుడు ఎలా స్పందించాలి వంటి అంశాలను వివరించారు. ముఖ్యంగా గ్యాస్ లీకేజీలు, షార్ట్ సర్క్యూట్లు, నిర్లక్ష్యంగా వాడే విద్యుత్ పరికరాల వల్ల ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయని తెలియజేశారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు భయపడకుండా సమయోచితంగా స్పందించడం చాలా ముఖ్యమని సూచించారు. చిన్న మంటలను నీరు, ఇసుక లేదా ఫైర్ ఎక్స్టింగ్విషర్ ద్వారా ఎలా అదుపులోకి తీసుకురావాలో ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు చూపించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం ముఖ్యమని చెప్పారు. ఇంట్లో, పాఠశాలలో విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా వినియోగించడం, గ్యాస్ స్టౌవ్ వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండడం అవసరమని సూచించారు. ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం రమాదేవి, ఉపాధ్యాయులు ఎం రవికుమార్, బి శ్రీనివాస్, డి కుమారస్వామి, కె వెంకటేష్, ఎండీ ఖాజా అలీ, ఎస్ జయశ్రీ, ఎం లింగయ్యతో పాటు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా సికే ఉపేందర్

### నియామక పత్రం అందజేసిన వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్






**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా సికె న్యూస్ చైర్మన్ ఉపేందర్ ను నియమిస్తూ టిజెఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ నియామక పత్రాన్ని అందజేశారు.వాటితో పాటుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కు ఇంచార్జ్ గా అదనపు బాధ్యతలను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా టిజెఏ యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని జర్నలిస్ట్ సమస్యల నివారణ కొరకు ఎల్లప్పుడూ ముందు వరుసలో నిలబడాలన్నారు.నియామక పత్రం అందుకున్న అనంతరం ఉపేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చినందుకు పదవికి న్యాయం చేస్తానని వర్కింగ్ జర్నలిస్ట్ ల సమస్యలపై నిరంతరం పోరాడుతానని అన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు రమణారావు కు ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి ఎన్ స్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిజిగిరి శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు రమణారావు ఎన్ యూ జెఐ ఉపాధ్యక్షులు రాజేంద్రనాద్ ప్రధాన కార్యదర్శి గౌరీ రాష్ట్ర యూనియన్ నాయకులు జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు 'ఈ-వేస్ట్' సేకరణే మార్గం: డీసీ సమ్మయ్య

### అత్తాపూర్‌లో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**గండిపేట్ : సూర్య ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అత్తాపూర్ పరిధిలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ దుర్గ నగర్ లో బుధవారం ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాల) సేకరణ మరియు రీసైక్లింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్తాపూర్ డీసీ సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చురుగ్గా హాజరైయ్యారు. ఈ సందర్భంగా డీసీ సమ్మయ్య మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో పెరిగిపోతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెద్ద ముప్పుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపయోగంగా ఉన్న పాత మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ భాగాలు, వైర్లు, బ్యాటరీలను ఇష్టారాజ్యంగా పారవేయడం వల్ల నేల, భూగర్భ జలాలు కలుషితం అవుతాయని, అందుకే వాటిని శాస్త్రీయంగా రీసైక్లింగ్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్, కమ్యూనిటీ ఆర్గనైజర్ రిసోర్స్ పర్సన్ మరియు జవాన్ శేఖర్ తో పాటు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొని ఇంటింటికీ తిరిగి ఈ-వేస్ట్‌ను సేకరించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎలక్ట్రానిక్ వస్తువులను పర్యావరణ హితంగా ఎలా డిస్పోజ్ చేయాలో వివరించారు. ఈ కార్యక్రమం లో సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్, సి ఓలు, ఆర్పీలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## వరికీ బినామీని కాను..: వైఎస్ విజయమ్మ

వైఎస్ కుటుంబంలో ఆస్తుల పంపిణీ వివాదం మరింత ముదిరి న్యాయస్థానాలకు చేరింది. తాను తన కుమార్తె వైఎస్ షర్మిలకు ప్రతినిధిగా వ్యవహరిస్తున్నానంటూ వస్తున్న ఆరోపణలను వైఎస్ విజయమ్మ తీవ్రంగా ఖండించారు. తాను ఎవరికీ బినామీని కాదని, స్వతంత్రంగానే నిర్ణయాలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు. చెన్నైలోని నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్ బెంచ్కు ఆమె కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు.జగన్ మోహన్ రెడ్డి, భారతి రెడ్డి తనకు ప్రేమతో ఇచ్చిన గిఫ్ట్ డీడ్ వాస్తవమేనని విజయమ్మ తన కౌంటర్లో పేర్కొన్నారు. క్లాసిక్ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ వాటాలను కూడా తగిన ప్రతిఫలం చెల్లించే కొనుగోలు చేశానని, ఈ ఒప్పంద పత్రాలను ఎవరూ కాదనలేరని తెలిపారు. ఒప్పందం ప్రకారం వాటా సర్టిఫికెట్లు, బదిలీ పత్రాలు తనకు అందజేసినప్పుడే కంపెనీలో వారి పాత్ర ముగిసిపోయిందని ఆమె వాదించారు. ఈడీ జప్తులో ఉన్న వాటాలను బదిలీ చేయకూడదన్న జగన్ వాదన కేవలం ఓ రాజకీయ ఎత్తుగడ మాత్రమేనని విజయమ్మ కొట్టిపారేశారు. సందూర్ పవర్ వాటాలను తనకు బదిలీ చేశాకే ఈడీ జప్తు చేసిందని, అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకని ఆమె ప్రశ్నించారు.

## మోయినాబాద్ డ్రగ్స్ కేసు

### ముగ్గురిపై హత్యాయత్నం కేసు నమోదు

బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి డ్రగ్స్ పార్టీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముగ్గురు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదైంది. రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మలపై కేసు నమోదైంది. మరోవైపు.. పైలట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. డ్రగ్స్ పార్టీ నిర్వహణ, నేరుగా ప్రమేయం ఉన్న ఆరోపణలతో 7 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని పార్టీ క్రమశిక్షణ కమిటీ ఆదేశించింది. ఈ డ్రగ్స్ పార్టీలో పైలట్ రోహిత్ రెడ్డి, టీడీపీ ఏలూరు ఎంపీ మహేష్ సహా మట్నొత్తం 11 మంది ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. రోహిత్ రెడ్డి, మహేష్ సహా మరో నలుగురికి డ్రగ్స్ పాటిజివ్గా తేలింది. ప్రస్తుతం మహేష్ బెయిల్పై బయట ఉండగా.. ఫాంహౌస్లో కాల్పులకు కూడా పాల్పడినందుకు రోహిత్ రెడ్డితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసి జైలుకు పంపారు.

## పోర్టు కార్యకలాపాలను ప్రారంభించాలి: సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ను ఒక కీలకమైన ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులలో కార్గో కార్యకలాపాలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని స్పష్టం చేశారు.ఈ మూడు పోర్టుల ద్వారా పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటకల నుంచి సరుకు రవాణా జరిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు వివరించారుఏపీ పోర్టులను కార్గో రవాణాలో గేమ్ ఛేంజర్గా మార్చాలని సూచించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.